ప్రజాశక్తి
శుక్రవారం 10 జనవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సంక్రాంతి రద్దీ

- ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు
- పండుగకు ముందు 1380, తర్వాత 600 బస్సులు
- ప్రధాన రూట్లలో సీట్ల కోసం ప్రయాణీకుల అవస్థలు
- దోచుకుంటున్న ప్రైవేటు ట్రావెల్స్

ప్రజాశక్తి - విజయవాడ

ఆర్‌టిసిని సంక్రాంతి రద్దీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రధాన రూట్లలో బస్సు సర్వీసులు నడపడానికి ప్రణాళిక రూపొందించారు. ప్రధానంగా హైదరాబాద్, విశాఖ, బెంగుళూరు, చెన్నై, రాజమండ్రి, అమలాపురం, భీమవరం తదితర రూట్లలో ప్రయాణికుల రద్దీకనుగుణంగా సర్వీసులను నడుపుతున్నారు. పండగకు ముందు ఈనెల 6వ తేదీ నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. అలాగే పండుగ తర్వాత ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈనెల 20వ తేదీ వరకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ కేంద్రంగా 1380 సర్వీసులను ప్రత్యేకంగా కేటాయించారు. సంక్రాంతికి ముందు 780 సర్వీసులు, పండుగ తర్వాత మరో 600 సర్వీసులు నడపాలని నిర్ణయించి అందుకనుగుణంగా డిపోల వారీగా సర్వీసులను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు సాధారణ ఛార్జీలను మాత్రమే వసూలు చేస్తున్నారు. సాధారణ ఛార్జీలకన్నా పండుగ సీజన్లో 50 శాతం అదనంగా ఛార్జీలు వసూలు చేసే విధానాన్ని తీసివేసినట్లు ఆర్టీసి ఉన్నతాధికారులు వెల్లడించారు. సూపర్ లగ్జరీ, ఎసి బస్సులకు కూడా సాధారణ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ బస్‌స్టేషన్ పరిధిలో 760 బస్సులను రోజువారీగా సాధారణంగా నడుపుతున్నారు. ఇవి కాకుండా పండుగ సీజన్లో విజయవాడ నుండి సుదూరు ప్రాంతాలకు అదనంగా 1350 సర్వీసులను నడుపుతున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్ఎం) ఎంవై దానం తెలిపారు. గురువారం నుంచి 13వ తేదీ వరకు విజయవాడ బస్‌స్టేషన్ కేంద్రంగా హైదరాబాద్ రూట్లో 296 ప్రత్యేక సర్వీసులు, అలాగే విశాఖపట్నంనకు 80, బెంగుళూరుకు 14, చెన్నైకు 13 సర్వీసులు, రాజమండ్రికి 235, అమలాపురం, భీమవరం తదితర రూట్లకు మరో 140 సర్వీసులను కేటాయించారు. గత రెండు మూడు రోజుల నుండి 68 ఆక్యుపెన్సీ రేషియో (సగటు ప్రయాణికుల సంఖ్య - ఒఆర్) ఉందని అధికారులు వెల్లడించారు. రద్దీ సీజన్‌ను అధిగమించడానికి అదనంగా డ్రైవర్లును ఎన్‌టిఆర్‌జిల్లా పరిధిలో ఉన్న ఎనిమిది డిపోలకు చెందిన 100 మంది ఔట్ సోర్సింగ్ డ్రైవర్లను కేటాయించారు. ప్రతి డిపో పరిధిలో ఉన్న డిఎంలతోపాటు మెకానిక్‌లను, ఇతర సిబ్బందిని అదనంగా విజయవాడ కేంద్రంగా రప్పిస్తున్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, సర్వీసులు నడిచేవిధంగా, ఎక్కడా అంతరాయం కలగకుండా ఉండటానికి వీలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పండుగ సీజన్ కారణంగా 150 సర్వీసుల వరకు గత మూడు రోజుల నుంచి విజయవాడ-హైదరాబాద్ రూట్లలో అదనంగా నడుపుతున్నారు. అయితే గత అనుభవాలతోపాటు టిఎస్ ఆర్‌టిసి (తెలంగాణా)ని దృష్టిలో ఉంచుకుంటే ప్రస్తుతం కేటాయించిన సర్వీసులు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి ఎంత వరకు సరిపోతాయోననే సందేహాన్ని ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు ప్రైవేటు ట్రావెల్స్ దందా సాగుతోంది. వారి దోపిడీకి అంతేలేకుండా పోతోంది. పండుగ రోజుల్లో విజయవాడ - హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర సుదూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులను ప్రైవేటు ట్రావెల్స్ వారు అడ్డగోలుగా దోచుకుంటున్నారు. రూ.1000 ఉన్న టికెట్‌ను మూడు నాలుగు వేల రూపాయలకు పెంచేసి ప్రయాణికుల జేబులకు చిల్లుపెడుతున్నారు. ఆర్‌టిసి, ఆర్‌టిఎ, పోలీసు అధికారుల మెతక వైఖరితో ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీ విపరీతంగా పెరిగిపోతోంది. రెండు మూడు రోజుల నుంచే విజయవాడ కేంద్రంగా వీరి దందా మరింత పెరిగిపోయిందని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆర్‌టిసి సర్వీసులను మరింత పెంచాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు. విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర, తదితర సుదూర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇప్పటికే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఆర్‌టిసి సర్వీసుల కోసం గంటల తరబడి విజయవాడ బస్‌స్టేషన్‌లోనే నిరీక్షిస్తున్నారు. రద్దీకనుగుణంగా మరిన్ని సర్వీసులను నడపడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు ఆర్‌టిసి అధికారులు వెల్లడించారు.

ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసిన యంత్రంతో నేత నేస్తున్న మంత్రి సవిత

10 చేనేత క్లస్టర్ల ఏర్పాటుకు బిర్లా గ్రూపు సహకారం

- చేనేత కార్మికుల ఉపాధికి టాటాతో ఒప్పందం
- మంత్రి సవిత
- నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో 10 చేనేత క్లస్టర్ల ఏర్పాటుకు ఆదిత్య బిర్లా గ్రూపు సహకారం తీసుకుంటున్నామని రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. విజయవాడ కన్వెన్షన్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ సంస్థ వీవర్స్ సర్వీస్ సెంటర్, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నికె హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్‌పో 2024-25ను మంత్రి గురువారం ప్రారంభించారు. ఎక్స్ పోలోని స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ చేనేత వస్త్రాల అమ్మకాలకు, నేతన్నలకు 365 రోజులపాటు పని కల్పించేందుకు టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఆ సంస్థ ఆధ్వర్యంలో కార్యకలాపాలు ప్రారంభించామన్నారు. గత ఆరు నెలల్లో కొత్తగా మూడు ఆప్కో షోరూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో మరిన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. త్వరలో 5 శాతం జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్‌కు చర్యలు తీసుకుంటామన్నారు. మగ్గాలకు

(మిగతా 2లో)

వైకుంఠ ఏకాదశి దర్శనాలకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : వైకుంఠ ఏకాదశి దర్శనాలకు శుక్రవారం ఆలయాల్లో పటిష్ట ఏర్పాట్లు చేశామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబుతో కలిసి వివిధ ఆలయాల ఈవోలు, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టరేట్ నుంచి ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రద్దీ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. వేదాద్రి నరసింహ స్వామి ఆలయం, నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, విజయవాడ బ్రాహ్మణ వీధి, లబ్బీపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలతోపాటు ఇతర ఆలయాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా దేవాదాయ అధికారి పి.సీతారామయ్య, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్, వివిధ ఆలయాల ఈవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలను ప్రైవేటీకరించొద్దు

ప్రజారోగ్య వేదిక రౌండ్‌టేబుల్‌లో వక్తల డిమాండ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ (విజయవాడ అర్బన్) : విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజారోగ్య వేదిక (జన స్వస్త్ అభియాన్) ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య బడ్జెట్ - ప్రజారోగ్యం" అన్న అంశంపై గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజారోగ్య రంగంలోని ప్రజాసంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈసమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.బి.హనుమయ్య మాట్లాడుతూ ఆరోగ్య శ్రీని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగిస్తే సామాన్యులకు వైద్య సేవలు మరింత దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా సాధారణ ప్రజలకు ఎంతోకొంత వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఆరోగ్య శ్రీ వైద్య సేవల పద్ధతిని పక్కనపెట్టి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగిస్తే సామాన్యులకు వైద్య సేవలు అందడం కష్టమవుతుందన్నారు. ఇది ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటీకరించడమే అవుతుందన్నారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ మానవ వనరుల అభివద్ధిలో ఆరోగ్యం పాత్ర చాలా కీలకమన్నారు. రాష్ట్రంలో 31.2 శాతం మంది ఐదేళ్లలోపు పిల్లల్లో సరైన శారీరక మానసిక ఎదుగుదల లేదని, 29.6 శాతం మందిలో ఎత్తుకు తగిన

(మిగతా 2లో)

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఎ నగర అధ్యక్షులు డాక్టర్ బి.హనుమయ్య

'ఠాగూర్'ను సందర్శించిన 'లిటిల్' విద్యార్థులు

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయాన్ని గురువారం విజయవాడ సమీపంలోని కానూరులో గల లిటిల్ మిలీనియం ప్రీ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఎంతో చిన్న వయసు గల విద్యార్థులు తమ మేధో వికాసానికి గ్రంథాలయం ఎలా దోహదపడుతుందో తెలుసుకున్నారు. లిటిల్ మిలీనియం స్కూల్ ఇన్చార్జి గాయత్రి, ఠాగూర్ గ్రంథాలయ అధికారిని కె.రమాదేవి వారికి అవగాహన కల్పించారు.

'చిత్తరంజన్'లో రంగవల్లులు పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : సంక్రాంతి పండుగ సందర్భంగా సత్యనారాయణపురంలోని చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో గురువారం రంగవల్లులు పోటీలు నిర్వహించారు. ఈముగ్గుల పోటీల్లో మహిళలు, గ్రంథాలయ పాఠకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే రంగవల్లుల ప్రపంచం అన్నారు.

అసమానతల సమాజం సంస్కరణకు రామానుజాచార్యులు కృషి : చిన జీయర్‌స్వామి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వెయ్యేళ్ల క్రితమే అసమానతల సమాజాన్ని సంస్కరించేందుకు సమతామూర్తి రామానుజాచార్యులు గట్టి ప్రయత్నం చేశారని శ్రీ త్రిదండి చినశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు. ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నేతత్వంలో గురువారం విజయవాడలోని పిబి సిద్ధార్థ కళాశాల ఆవరణలో గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. అనంతరం చినజీయర్ స్వామి మాట్లాడుతూ రోమన్ చర్చి అజమాయిషీలో పాలనావ్యవస్థ ఉన్నట్లే, మనదేశంలో రాజకీయ వ్యవస్థను ఆలయాలు శాసించే కాలంలో పుట్టిన రామానుజాచార్యులు అస్పృశ్యులకు ఆలయప్రవేశం కల్పించారని, మంత్రోపదేశం చేశారని, సంఘసంస్కరణను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. పంచసహస్రావధాని, ధనుర్మాసం సందర్భంగా డాక్టర్ మేడసాని మోహన్ భాగవత సప్తాహాన్ని సిద్ధార్థ కళాపీఠం ఏర్పాటుచేయడం శుభకరమన్నారు. ఫిబ్రవరి మొదటివారంలో సీతానగరంలోని విజయకీలాద్రిపై 35 అడుగుల ఆంజనేయస్వామి ఏకశిలావిగ్రహ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలితాప్రసాద్, కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వరరావు, సిద్ధార్థ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, సిద్ధార్థ విద్యాసంస్థల సంచాలకులు, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ ఘనంగా సత్కరించారు.

మాట్లాడుతున్న చిన జీయర్ స్వామి

ఇంటిపేరు మార్పు

పాల శేషరత్నం (ఓల్డ్ నేమ్) w/o పాల సురేష్, డోర్ నెంబర్ 2-73, కొత్త రామాలయం స్ట్రీట్, ఉప్పులూరు.
పాన్‌కార్డ్, ఆధార్‌కార్డ్, అండ్ పాస్‌పోర్టులలో **పండల శేషారత్నం** అను పేరు ఉంది. కనుక నాపేరును **పండల శేషారత్నం** (కొత్తపేరు) గానే పరిగణించగలరు.

In the Court of the XV Addl District JUDGE AT NUZVID
IA No. 591/2024 in OP No. 19/2017

Between:
PARVATAM PARVATHI - Petitioner / Plaintiff
AND - Cheruku Janardhana Rao (died) & others
- Respondents, Deffendents

R6-Cheruku Narasimha Rao, S/o. Brahmaiah, Agriculture, R/o. D.No. 1-82A, Erucopadu Village, Chinthalapadu Revenue Village, Tiruvuru Mandal, NTR District, erstwhile Krishna District.
R9-Narukulla Venkateswara Rao, S/o. Seetharamaiah, Agriculture, R/o. D.No.1-121A, Chintalapadu Village, Tiruvuru Mandal, NTR District, erstwhile Krishna District.
R10-Cheruku Venata Narayana, S/o. China Narsaiah, Agriculture, R/o. Erucopadu Village, Chinthalapadu Revenue Village, Tiruvuru Mandal, N.T.R. District, erstwhile Krishna District.
R11-Kongala Ramulu, S/o. Pullaiah, Agriculture, R/o. Erucopadu Village, Chinthalapadu Revenue Village, Tiruvuru Mandal, N.T.R. District, erstwhile Krishna District.
R13-Yanamardhi Durgamma, W/o. Kanna Rao, Agriculture, R/o. Rajupalem Village, Gampala gudem Mandal, N.T.R. District, erstwhile Krishna District.

పై నెంబర్లు అయిన అడ్రస్సు గల Respondents అయిన R6,R9,R10,R11,R13కు నోటీసు నిమిత్తము ది. 20-01-2025 వ తేదీన వాయిదా అయిఉన్నది. కావున పై నెంబరులోని Respondents అయిన R6, R9, R10, R11 మరియు R13 ది. 20-01-2025న ఉదయం గం|| 10.30 ని||లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేదా మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడును. యిందుమూలముగా తెలియజేయటమైనది. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాయిదా తేది. 20-01-2025.

మత్తి శ్యామ్, M.Com., LLB., అడ్వకేట్
30-9-7, ఎ.బి.హోమ్స్, ఎఫ్.ఎఫ్-2, నంబూరి వారి వీధి, దుర్గా అగ్రహారం, విజయవాడ-2, సెల్: 9297051666

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT VISAKHAPATNAM
DISPUTE No. 200 / 2023

Between:
M/s. Margadarsi Chit Fund Ltd., Seethampeta Branch, Visakhapatnam-530016, Rep by its Foreman/Branch Manager Sri K.Rama Krishna
... Disputant / Plaintiff
And:
M/s. Sri Aditya Infra Housing India Pvt Ltd., and 5 others
... Opponents / Respondents
To:
OP-2: Mr. Machineni Srinivasa Rao
S/o. M.Venkata Ratnam, Hindu, A/a 52 years, Prop. Coastal City, 2nd Floor, Honey Tower, Veterinary Colony, Vijayawada - 520006. R/at. D.No.2-41, BB Gudem, Gannavaram (Mandal), NTR Dist. A.P. Pin - 521270.

దావా సమన్లు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వాది తనకు రావలసిన బాకీ రూ.1,11,20,686/-లు రాబట్టు నిమిత్తము పైనెంబరు దావాదాఖలు చేసినందున సదరు దావాలో మీకు ఆక్షేపణలున్న యెడల **తే:13-02-2025దిన ఉదయం గం. 11.00 ని||లకు** పైనుదహరించిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, 6వ అంతస్తు, ఉడా బిల్డింగ్, సిరిపురం, విశాఖపట్నం ఆఫీసు నందు స్వయంగా కాని వకీలు ద్వారా హాజరై తెలియపరచుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడును.

(By the Order of Deputy Registrar of Chits)
K.RAMA KRISHNA
Foreman / Branch Manger
of the Disputant Company
Visakhapatnam.

మొదటిపేజీ తరువాయి

10 చేనేత క్లస్టర్ల ఏర్పాటుకు బిర్లా గ్రూపు సహకారం

200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు తెలిపారు. నూలు కొనుగోలుకు నేతన్నలకు 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా పథకం వర్తింప చేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం రాయితీ అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఎమ్మిగనూరుతోపాటు రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని, చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్‌తో పాటు టెక్స్‌టైల్స్ పార్కు కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నూతన టెక్స్‌టైల్స్ పాలసీ అమలు చేయబోతున్నామన్నారు. విజయవాడలో వారం రోజులపాటు నిర్వహించే ఎక్స్‌పోలో ఎపితోపాటు తెలంగాణ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, జమ్మూ కశ్మీర్, బీహార్‌కు చెందిన 49 మంది చేనేత కార్మికులు, సొసైటీల వారు స్టాళ్ళు ఏర్పాటు చేశారని తెలిపారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి దష్టికి రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలను తీసుకెళ్లినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఎండీ పావనమూర్తి, వీవర్స్ సర్వీస్ సెంటర్ డీడీ సాహూ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న మంత్రి సవిత

ఆరోగ్యశ్రీ సేవలను ప్రైవేటీకరించొద్దు

బరువు లేరని, 54 శాతం మంది గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లల్లో బరువు తక్కువ పిల్లలు రాష్ట్రంలోనే అత్యధిక మంది ఉన్నారని, ఇది గిరిజన ప్రాంతాల్లో పోషకాహార లోపం తీవ్రతను సూచిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో సరిపడా సిబ్బంది, పరికరాలు, మందులు అందుబాటులో లేవన్నారు. ఈనేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్లో కనీసం 6 శాతం నిధులు ఆరోగ్య రంగానికి కేటాయించి ఖర్చు చేయాలన్నారు. సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద కోట్లాది రూపాయల బిల్లుల చెల్లింపు పెండింగ్‌లో ఉండడంతో కార్పొరేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ పథకం కింద కేసులు తీసుకోవడంలేదన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల కూడా చేశాయన్నారు. ఇది ఆందోళనకర విషయమన్నారు. ఆరోగ్యశ్రీని ప్రైవేటు బీమా పథకంగా మార్చడం వల్ల సాధారణ ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సరిగా అందదన్నారు. ఎం.వి.రమణయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ రాజ్యాంగం జీవించే హక్కును హామీ ఇస్తుందని, కానీ సరైన ఆరోగ్యం లేకుండా మనిషి ఎలా బతకగలడన్నదే ప్రశ్న అన్నారు. జీవించే హక్కు ఆరోగ్య హక్కును సూచిస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ప్రకారం ప్రజలందరికీ అవసరమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. ఇవి ఆరోగ్య రంగం ప్రభుత్వ రంగంలోనే ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రైవేట్ బీమా రంగం వారు క్లయిమ్‌లను తిరస్కరించడం చాలా ఎక్కువగా ఉన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కుటుంబానికి రూ.2500 ప్రీమియం చొప్పున 1.40 కోట్ల కుటుంబాలకు ప్రీమియంగా ప్రభుత్వం రూ.3500 కోట్లను బీమా కంపెనీకి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆరోగ్య రంగానికి కేటాయించిన మొత్తంలో ఈ ఇన్సూరెన్స్ ప్రీమియానికి పోగా, మిగిలిన బడ్జెట్ నిధులు ఆస్పత్రుల పరిపాలన, సంరక్షణ, ఆరోగ్య రంగం విస్తరణకు సరిపోవన్నారు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రోత్సహించడం సామాన్యుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడమేనని అన్నారు. ప్రజారోగ్య వేదిక ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.విజయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ బడ్జెట్లో కనీసం 15 శాతం ఆరోగ్య రంగానికి ఖర్చు చేయాలని 1946లోనే బోరే కమిటీ సిఫార్సు చేసిందని, కానీ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు 3 శాతం కంటే తక్కువగానే ఖర్చు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పేరుమార్పు / సవరణ

నేను అప్పనపల్లి మంగాదేవి W/o కొత్తపల్లి దుర్గ ప్రసాద్, నివాసం: డోర్ నెం. 61-8/9-9, సత్యనారాయణ నగర్, 1వ లైన్, కృష్ణలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
నా యొక్క కుమారుడి పూర్వపు పేరు సెట్ల నిర్గం నిహాల్. ఇప్పుడు వివాహ అనంతరం సెట్ల నిర్గం నిహాల్ నుండి కొత్తపల్లి నిర్గం నిహాల్ S/o కొత్తపల్లి దుర్గ ప్రసాద్ **(KOTHAPALLI NIRGAM NIHAL S/o KOTHAPALLI DURGA PRASAD)** గా పిలవబడును. ఆధార్‌లో కార్డులో మరియు భవిష్యత్ సవరణల కొరకు.

పాస్‌పోర్టు పోయినది

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామానికి చెందిన చింతమనేని అరవిందబాబు (తండ్రి) భవాని శంకర ప్రసాద్ కు చెందిన పాస్ పోర్టు పోయినది. భారత ప్రభుత్వం 1999 లో B1222425 నెంబర్ గల పాస్ పోర్టు జారీ చేసింది. ది.20-12-2023 వ తేదిన పొన్నవరం గ్రామం నుండి వీరులపాడుకు బైక్ పై వెల్తుండగా , బైక్ ట్యాంక్ కవర్ లో ఉన్న పాస్ పోర్ట్ మార్గమధ్యలో జారి పోయింది. పై పేరుతోగల పాస్ పోర్టు దొరికిన వారు 9052528324 నెంబర్ కు సమాచారం అందించగలరు.

మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా కోర్టు, కృష్ణాజిల్లా, గుడివాడ
A.S. No. 9/2022

Between :
Vemuri Lakshmi rep. by her GPA Holder Vemuri Sitaramanjaneya vara Prasad
..... Appilent
AND
1) Tummalapalli Annapurnamma Brahmin Students Home, Governorpet, Vijayawada. Rep by its Secretary and others
.... Respondents

Respondent No.2
దామరాజు వెంకట మహిసుతశర్మ, తండ్రి : లేటు హనుమంతరావు, 3వ ఫ్లోర్, సత్యలక్ష్మి ఆపార్ట్‌మెంట్స్, వెంకటేశ్వరరావు స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-2.
Respondent No.3
బొనం జోజిబాబు తండ్రి : రాములు, డోర్ నెం. 8/315-20, రాజేంద్రనగర్, గుడివాడ.

పై నెంబరు అప్పీలులో శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.2 అండ్ 3 వారికి నోటీసు పేపరు ప్రకటన ద్వారా సర్వ్ చేయించుటకు అప్పీలును ది. 22-01-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన రెస్పాండెంటు నెం. 2 మరియు 3 వారలు స్వయంగా గానీ, వారి అడ్వకేటుగారి ద్వారా గానీ పై తేదీన ఉదయం 10-30 గం.లకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల అప్పీలుపై రెస్పాండెంట్లు 2 మరియు 3 వారల పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
గుడివాడ
ది. 8-1-2025
కె.వి.రామకృష్ణారెడ్డి,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 9490881180

ప్రకటన

నా క్లయింటైన మొక్కపాటి వెంకటేశ్వరరావుగారి కుమారుడు రమేష్‌బాబు, డోర్ నెం.59ఎ-7-30, సాయిబాబా గుడి, ఎస్.బి.ఐ. కాలనీ, వాటర్ ట్యాంక్ ఎదురు, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా:-
నా క్లయింటు ది.07.01.2025 వ తేదీన తన ఆస్తికి సంబంధించిన ఒరిజనల్ లింకు డాక్యుమెంటు విక్రయ దస్తావేజునెం. 1341/11 కానుమోలు రిజిస్ట్రారువారి ఆఫీసులో రిజిష్టరు అయిన డాక్యుమెంటును జిరాక్సులు తీయు నిమిత్తం తీసుకునివెళ్ళగా, మార్గమధ్యములో సదరు డాక్యుమెంటు కనపడకుండా పోయినది.నా క్లయింటు సదరు డాక్యుమెంటు కొరకు చుట్టుప్రక్కల విచారించగా, కనిపించలేదు. కావున యావన్మందికీ తెలియజేయునది ఏమనగా పై ఉదహరించిన ఒరిజనల్ లింకు డాక్యుమెంటు విక్రయ దస్తావేజునెం. 1341/11 ఎవ రికైనా దొరికినయెడల నాకుగారి, నా క్లయింటుకుగాని అందజేసినయెడల తగిన పారితోషికం ఇవ్వబడును.
విజయవాడ,
తేది. 08.01.2025.
ఇట్లు,
బి.కరుణేంద్రరావు,
న్యాయవాది,
ఎన్.ఎస్.యం. పబ్లిక్ స్కూల్ రోడ్, పటమట,
విజయవాడ-520 010 సెల్ నెం. 93912 77454
నా క్లయింటు సెల్ నెం.9290539288

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెం. 13/2022

Between :
తురకా రాములమ్మ ...వాది
మరియు
తురకా మనోహరి వగైరాలు ...ప్రతివాదులు
To, **2వ ప్రతివాది**
తురకా లోకేష్, తండ్రి లేటు సాంబశివరావు @ సాంబ, జుజ్జూరు గ్రామం, వీరులపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి అనేక పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నందున మీకు సమన్లు నిమిత్తం ది 20-1-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీ వాదన ను వినిపించవలసి యున్నది. లేనిచో మీ పరోక్షమందు దావాను తీర్మానించ గలరనియు ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేదీ 20-1-2025
ఇట్లు
నందిగామ **పి.రామచంద్రారెడ్డి,**
ది.6.1.2025 **న్యాయవాది, నందిగామ.**

గౌరవ 3వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు
E.A. 50/2021 in E.P. 39/2021 in O.S. 173/2002

Between :
Patibandla Thanuja, Rep by hers Power of Attorney K.Pratapkumar.... Claim Petitioner
AND
Anne Seetha Ratnam and others
.... Respondents
To,
Movva Pushpavathi W/o Subba Rao, Penamaluru, ... Respondent No.5
Aravapalli Suseela, W/o Late Sambasiva Rao, Penamaluru .... Respondent No.6
Aravapalli Rajesh, S/o Late Sambasiva Rao, Penamaluru .... Respondent No.7
Aravapalli Sirisha D/o Late Sambasiva Rao, Penamaluru . ... Respondent No.8
పైన పేర్కొన్న శ్రీ కోర్టులో పైన వ్రాసిన క్లయిమ్ పిటీషన్‌లో మీరందరూ రెస్పాండెంటు నెం. 5 టు 8 వార్లు అయివున్నారు. శ్రీ కోర్టువారు మీరందరూ శ్రీ కోర్టువారి ఎదుట హాజరగు నిమిత్తం ది. 20-01-2025నకు వాయిదా వేసినారు. కావున మీరందరూ శ్రీ కోర్టువారి ఎదుట ది. 20-1-2025 ఉదయం 10-30 గం.లకు మీరందరూ స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలసినదిగా శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేకరు తెలియజేయటమైనది. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు పై నెంబరు పిటీషన్‌ను తీర్మానించెదరని తెలియపరచుచున్నాను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 20-1-2025
సమయం : 10-30 గం.లకు
3వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి
విజయవాడ వారి కోర్టు
యలమంచిలి రామకృష్ణ,
క్లయిమ్ పిటీషనర్ తరపు న్యాయవాది, విజయవాడ.

గౌరవ 3వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు
E.A. 49/2021 in E.P. 39/2021 in O.S. 173/2002

Between :
Patibandla Thanuja, Rep by hers Power of Attorney K.Pratapkumar.... Claim Petitioner
AND
Anne Seetha Ratnam and others
.... Respondents
To,
Movva Pushpavathi W/o Subba Rao, Penamaluru, ... Respondent No.5
Aravapalli Suseela, W/o Late Sambasiva Rao, Penamaluru .... Respondent No.6
Aravapalli Rajesh, S/o Late Sambasiva Rao, Penamaluru .... Respondent No.7
Aravapalli Sirisha D/o Late Sambasiva Rao, Penamaluru . ... Respondent No.8
పైన పేర్కొన్న శ్రీ కోర్టులో పైన వ్రాసిన క్లయిమ్ పిటీషన్‌లో మీరందరూ రెస్పాండెంటు నెం. 5 టు 8 వార్లు అయివున్నారు. శ్రీ కోర్టువారు మీరందరూ శ్రీ కోర్టువారి ఎదుట హాజరగు నిమిత్తం ది. 20-01-2025నకు వాయిదా వేసినారు. కావున మీరందరూ శ్రీ కోర్టువారి ఎదుట ది. 20-1-2025 ఉదయం 10-30 గం.లకు మీరందరూ స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలసినదిగా శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేకరు తెలియజేయటమైనది. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు పై నెంబరు పిటీషన్‌ను తీర్మానించెదరని తెలియపరచుచున్నాను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 20-1-2025
సమయం : 10-30 గం.లకు
3వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి
విజయవాడ వారి కోర్టు
యలమంచిలి రామకృష్ణ,
క్లయిమ్ పిటీషనర్ తరపు న్యాయవాది, విజయవాడ.

ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని

విద్యుత్ బిల్లులు దహనం

విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యుత్తు ఇంధనపు సర్ఛార్జీ పేరుతో ప్రజలపై వేసిన భారాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి బూర.సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం మచిలీపట్నం రాజుపేట లోని 37, 38,39 డివిజన్లలో సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో పెంచిన ట్రూఅప్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసే భారాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. అనంతరం విద్యుత్ బిల్లుల కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మీద దొడ్డిదారిన కరెంటు చార్జీలను పెంచుతుందని, రెండేళ్ల క్రితం (2022-22) వాడుకున్న కరెంటుకు ఆనాడు బిల్లు కట్టిన మళ్లీ అనంగా సద్దుబాటు చార్జీల పేరుతో 6072 కోట్ల రూపాయలు భారం పదులపై ఈ ప్రభుత్వం వేస్తుం దన్నారు. జనవరి 2025 నుండి మరో 9414 కోట్ల రూపాయలు భారం ప్రజలపై వేయడానికి రంగం సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వం ఈ ఆరు నెలల కాలంలోనే 15,486 కోట్ల రూపాయల భారం ప్రజలపై వేస్తుందని ఈ చర్య అమానుషం, ఆ భారాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు టి చంద్రపాల్, సిఐ సిహెచ్ జయ రావు, ఎండి యూనస్, కొడాలి సుజాత, ఐద్వా పట్టణ కమిటీ అధ్యక్షురాలు సి హెచ్. విజయలక్ష్మి, సభ్యులు బూర భవాని పాల్గొన్నారు.

12న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కోడూరు : లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 22 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కోడూరులో 12వ తేదీ ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి తెలిపారు. కోడూరులోని శ్రీ వెంకట రామకష్ణా థియేటర్ ప్రాంగణంలో జరిగే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. వివరాలకు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీం సభ్యులు మాచర్ల నారాయణ, బడే నాని బండే జయ కిషోర్ లను సంప్రదించాలని అయ్యప్ప స్వామి అన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : రోడ్డు భద్రత మహోత్సవాలు భాగంగా చైతన్య స్కూల్లో గన్నవరం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ వి.పెద్దిరాజు ఆధ్వర్యంలో గురువారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా జాగ్రత్తల గురించి సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థులలో అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేశారు.

తంబి జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి-ఉంగుటూరు : పాప సంకీర్తన కతోలికులకు దేవుని అనుగ్రహం అని నూజివీడు టౌన్ విచారణ గురువులు రెవ ఫాదర్ లాము జయరాజు అన్నారు. బ్రదర్ జోసఫ్ తంబి 80వ వవర్ధంతి మహోత్సవం సందర్భంగా జరుపుతున్న నవదిన ప్రార్థనలలో బాగంగా 6వ రోజు ప్రార్థనలను తుట్టగుంట, మెట్లపల్లి, వీరపనేనిగూడెం గ్రామాల సంఘస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫాదర్ జయరాజు మాట్లాడుతూ బ్రదర్ జోసఫ్ తంబి జీవితం ఆదర్శంగా తీసుకుని జీవించాలన్నారు పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు ఫాదర్ అభిలాష్ గోపు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన పడమటి నాగ ముని అనే వ్యక్తి బుధవారం ఆయ్యంకి భీమా నది పంట కాలవ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నాగముని అంత్యక్రియల నిమిత్తం మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ గురువారం అతని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ ఆంధ్ర ప్రదేశ్ పడవల మోహన్ త్రినాథ్, ప్రత్తిపాటి కోటేశ్వరావు, ప్రత్తిపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

వీల్‌చైర్ బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం : కండరాల వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న మంగళగిరి మండలం ఆత్మకూరుకు చెందిన పాలపర్తి ప్రమోద్‌కు గన్నవరం మానవతా స్వచ్ఛంధ సేవా సమస్త రూ.40 వేల విలువైన షిఫ్టింగ్ వీల్ చైర్‌ను గురువారం అందజేసింది. ప్రమోద్ విజ్ఞాపన మేరకు మానవతా సంస్థ స్పందించింది. కంప్యూటర్ జాబ్ వర్క్ చేసుకునే ప్రమోద్ అనేక సంవత్సరాలుగా కండరాల వ్యాధితో మంచానికి పరిమితమయ్యాడు. ప్రస్తుతం వీల్ చైర్ అందించడంతో తనకు చాలా వరకు ఇబ్బంది తప్పిందని, తన పని సాఫీగా సాగేందుకు వీల్ చైర్ తోడ్పడుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ సంస్థ ప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు. మానవతా సంస్థ అధ్యక్షులు మడుపల్లి బాల కష్ణమూర్తి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ గన్నవరం శాఖ ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్, సహాయ కార్యదర్శి వీసం ప్రసాద రావు, సభ్యులు వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రిక్షాలను ప్రారంభిస్తున్న కొనకళ్ళ నారాయణరావు, ఎంఎల్ఎ బుద్ధ ప్రసాద్

చెత్త తరలింపు రిక్షాలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్మూలనకు నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య రిక్షాలను రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ గ్రామా లను స్వచ్ఛందంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, మాజీ ఎంపీపీ బం డే కనకదుర్గ, చల్లపల్లి వైస్ ఎంపీపీ మండల టిడిపి అధ్యక్షులు మోర్ల రాంబాబు, చల్లపల్లి సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి హాకీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-గూడూరు : జిల్లా స్థాయి బాలుర హాకీ జట్టు ఎంపిక చేసినట్లు కష్ణాజిల్లా హాకీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణం హరికష్ణ తెలిపారు.గూడూరు మండలం గూడూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్ జానియర్ జట్టు ఎంపిక చేశామన్నారు. ఈ నెల 17, 18, 19 తేదీలలో మదనపల్లెలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో సబ్- జానియర్ బాలుర జట్టు పాల్గొంటుందని తెలిపారు. బి.రుత్విక్వి, నాగచైతన్య, టి.యమ్. డి. ముజీద్, ఎన్. చేతన ఆవరనాద్,ఎన్. సాయి బాబు,యు. రుత్విక్, ఎస్. జస్వంత్ కుమార్,ఎస్. వెంకట సాయి,కె.డి. నాగేంద్ర వర్మ,వి. హేమచంద్ర,వి. మనోజ్ ,ఆర్. సాయి రూపేష్ అరవింద్, లోకేష్ వీరబాబు, టి. తరణ్ కుమార్,ఎ. మహేష్, ప్రేమ్ కుమార్, ఎ. నంద, రై. విక్రమ్ లక్ష్మీనాథయస్. కె. ఇబ్రహీమ్ లు ఎంపికయ్యారన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండ్ ఎస్ జి ఎస్ కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఎండి బాబు, ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు గురువారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్ కొరకు తెలుసుకోవాల్సిన నిర్ణయాలు, లక్ష్యాలు ఎలా సాధన చేయాలో బాబు ఎడ్యుకేషన్ సర్వీసెస్ ప్రతినిధి ఎంఎన్ఎస్ చక్రవర్తి సూచించారు. వివిధ కెరీర్ ఎంపికలు, పరిశ్రమ పోకడలు, విద్యాసం బంధ మార్గాలపై ఉపాధి శిక్షణాధికారి శ్రీనివాసరావు, కిషోర్ తెలియచేశారు. ప్రిన్సిపా ల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం ఎనికెపాడు శివాలయం సెంటర్ నుండి వంద అడుగుల రోడ్డు సర్కిల్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఓ వ్యక్తి గాయపడ్డాడు. వంద అడుగుల రోడ్డులో ద్విచక్రంపై వెళుతూ క్రాస్ క్రాసింగ్ చేస్తున్న మామ, కోడలును అటుగా వస్తున్న టిప్పర్ లారీ అతి వేగంతో బైకును ఢీకొంది. బైకు లారీ కిందపడటంతో ఎర్రం శెట్టి సుష్మ (22) స్పాట్‌లోనే మృతిచెందింది. ఆమె మామ తీవ్ర గాయాలకు గురయ్యాడు. అతన్ని చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మతురాల సుష్మ ఎనికేపాడు వాసిగా గుర్తించారు. ఆమె మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఆటోనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అత్తను చంపిన అల్లుడు

ప్రజాశక్తి-కంకిపాడు : కుటుంబ కలహాల నేపథ్యంలో అత్తను అల్లుడు చంపిన ఘటన పెనమలూరు మండలం పోరంకిలో గురువారం జరిగింది. .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోరంకికి చెందిన ఉమ్మడి రాణి (65) కుమార్తె స్వర్ణలతను తెలంగాణా రాష్ట్రానికి చెందిన నరేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. స్వర్ణలత మొదటి భర్త చనిపోవడంతో నరేష్ రెండో వివాహం చేసుకున్నారు. అయితే మొదటి భర్తకు పుట్టిన కుమార్తె చదువు విషయంలో కుటుంబ వివాదాల నేపథ్యంలో అత్త అయిన ఉమ్మడి రాణిని అల్లుడైన నరేష్ కక్షకట్టి గురువారం దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాణి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీకొన్న కారు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మంగినపూడి బీచ్ రోడ్డులో కొత్తపూడి గ్రామం అడ్డ రోడ్డు వద్ద గురువారం ప్రమాదం జరిగింది. బీచ్ వైపు నుంచి వస్తున్న కారు ఆటోను ఢీకొంది. ఈ కారులో విజయవాడ,గుడ్లవల్లేరుకు చెందిన విద్యార్థులు ఉన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేయగా స్థానికులు అడ్డుకోవడంతో కారులోని యువతి స్థానికులపై వీరంగం చేసింది. దీంతో స్థానికులు తాలూకా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ప్రమాదంలో దెబ్బతిన్న ఆటోకు నష్టపరిహారం ఇప్పించారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-కోడూరు : అమ్మవారి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో చోటుచేసుకుంది. బుధ వారం రాత్రి తుంగ పల్లెమ్మ అమ్మవారి ఆలయ హుండీ పగలగొట్టి దుండగులు చోరీ చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ విషయంపై కోడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా సంఘటనా స్థలానికి అవనిగడ్డ సీఐ యువకుమార్ తమ బదంతో చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి మచిలీపట్నం క్లూస్ టీం, డాగ్ స్కాడ్, సహాయంతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ఆలయం వద్ద సీసీ కెమెరా హార్డ్ డిస్క్‌ను కూడా చాకచక్యంగా దుండగులు అపహరించి ఆలయ హుండీ చోరీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా దుండగులను గుర్తించి శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

దాడి అమానుషం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోట్లవల్లూరు ఇసుక క్వారీ వద్ద బుధవారం కార్మికుల మధ్య జరిగిన గొడవలో టిడిపి కార్యకర్తను కొట్టడం అమానుషం అని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని పార్టీలకు చెందిన ఇసుక కార్మికులు తమకు ఇసుక తోలుకొనే పని కావాలని కోరారని, గ్రామ ప్రజల జీవన అభివద్ధి కోసం ఇసుక క్వారీ ఏర్పాటు చేసి సక్రమంగా నడుపుతున్నామని తెలిపారు. అయితే మంగళవారం వైసిపి కార్యకర్తలు కొంతమంది మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రోద్బ లంతో కార్మికుల మధ్య చిచ్చు రేపారని, గొడవలు సష్టించారని ఈ గొడవల్లో టిడిపి కార్యకర్త ఈడే వాసును దారుణంగా కొట్టారని తెలిపారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మాట్లాడతామని, కార్మికులంతా కలిసి పని చేసుకోవాలని సూచించారు.

ఉరుసు మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలు గురువారం నాడు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉరుసు మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా వారిని సాదరంగా ఆహ్వానించి ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఘనంగా సన్మానించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన షాబుఖారీ బాబా దర్గా ఉరుసు మహోత్సవంలో పాల్గొనటం ఎంతో సంతోషకరమన్నారు. ప్రతిరోజు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫారూఖ్ షిబ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ముఖేష్ మీనా

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు గురువారం రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ ఈవో ఎం.రత్నరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నగరపంచాయతీ ప్రత్యేక బడ్జెట్ సమావేశం గురువారం చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం మంజూ రు చేసే గ్రాంట్లు, వివిధ పన్నుల రూపంలో వచ్చే ఆదాయం రూ.6.56 కోట్ల మేర ఉంటుందని అంచనాతో కౌన్సిల్ ఆమోదం తెలిపారు. రాను న్న ఆర్థిక సంవత్సరంలో ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగుల వేతనాలు, తాగునీటి సరఫ రా, వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్య పనులు, సిబ్బంది యూనిఫాం, మరుగుదొడ్ల నిర్వహణ, వేసవిలో మంచినీటి ట్యాంకర్ల నిర్వహణ తదితర ఖర్చులకు కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో కమిషనర్ జి. లోవరాజు, కౌన్సిల ర్లు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో యుటిఎఫ్ సభ్యులు, రిటైర్డ్ హెచ్ఎం బొద్దుకోలు వెంకటేశ్వరరావు (69) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. వెంకటేశ్వరరావుకు భార్య, కుమారులు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని నందిగామ మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, యుటిఎఫ్ నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, బొద్దుకోలు రమణయ్య, నరసింహారావు, పిల్లి జయరాజు సందర్శించి నివాళు లర్పించారు.

హాస్టల్ సందర్శన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణం కాకాని నగర్‌లో బుధవారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ ను కూటమి నేతలు మరియు అధికారులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను విద్యార్థినుల భోజన సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఎన్.ఆర్ శంకర న్ వనరుల కేంద్రము కార్యక్రమంలో భాగంగా బాలికల వసతి గృహంలో వారి పాఠ్యాంశాల నిమిత్తం ఎల్ఈడి స్క్రీన్ ను ప్రారంభించారు. ఎల్ఈడి స్క్రీన్ పై విద్యార్థినులకు ఆల్ ది బెస్ట్ అని శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ భారాలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల అదనపు భారం మోపొద్దని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. మైలవరం గ్రామంలో ట్యాంక్ బజార్లో పేద ప్రజలతో కలిసి విద్యుత్ బిల్లులను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సామాన్యులు విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు ప్రజలపై బాదుడే బాదుడు కార్యక్రమాలను ప్రారంభించిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో చంటి, ఎర్రంశెట్టి ఎర్రమ్మ, మల్లేశ్వరి, రవి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తిరువూరు మండలంలోని సురవరం గ్రామంలో గ్రామస్తులు కరెంట్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి నరసింహారావు, మాజీ కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యకర్త నామ శ్రీమన్నారాయణ, వినియోగదారు కోమటి మారేశ్వరరావు, రామయ్య, గోపిశెట్టి వైకుంఠరావు, రాచబంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు: జి.కొండూరులోని స్థానిక గుడి సెంటర్‌లో ప్రజలతో కలిసి విద్యుత్ బిల్లుల ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పంది సాంబశివరావు, గ్రామ కార్యదర్శి సుంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ పరిధిలోని గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో విద్యుత్ బిల్లులు పెంపుదలతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపధ్యంలో గురువారం కార్పొరేటర్ బోయి సత్యబాబు విద్యుత్ బిల్లులు పరిశీలించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచం తగ్గిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకుండా పేద మధ్యతరగతి ప్రజలందరికీ ఆరు నెలలోనే రూ.16 వేల కోట్లు భారాలేయడం ప్రజల్ని మోసగించడమేనని అన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం పెంచిన చార్జీలు వెంటనే రద్దుచేసి విద్యుత్ భారాల నుండి ప్రజలను విముక్తి చేయాలని డిమాండ్ చేశారు.

మైలవరంలో...

తిరువూరులో...

జి.కొండూరులో...

ప్రజానాట్య మండలి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రజానాట్యమండలి ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ప్రచురించిన 2025 నూతన సంవత్సర కేలండర్‌ను విజయవాడ సున్నపు బట్టీల సెంటర్‌లోని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా అమ్మ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు, ఎంబివికె బాధ్యులు బి.ఆర్ తులసీరావు, వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, ఆక్వాడెవిల్స్ బాధ్యులు వై.రమేష్, అమరావతి బాలోత్సవం అధ్యక్షులు ఎస్.పి రామరాజు, నాటక రంగ ప్రముఖులు బొర్రా నరేన్, అమ్మ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ బాబు, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ మల్లెల త్రివేది, నాగార్జున యూనివర్సిటీ గణిత అధ్యాపకులు డాక్టర్ ఎస్.లెనిన్ బాబు ప్రసంగించారు. భిన్న సంస్కృతులను పరిచయం చేస్తూ ప్రతీ సంవత్సరం అందమైన క్యాలెండర్ ను ప్రచురిస్తున్న ప్రజానాట్యమండలి ని పలువురు అభినందించారు. కళ ప్రజల కోసం లక్ష్యంగా కళారూపాలు తయారుచేసి ప్రదర్శిస్తున్న ప్రజానాట్యమండలి కి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్నే భాశం, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాసరావు, టి. పెద్దిరాజు, పి.అప్పన్న మరియు సీనియర్ నాయకులు ఆర్.రాఘవయ్య, జి.వి రంగారెడ్డి పాల్గొన్నారు.

సోలార్ పవర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాకేష్ పబ్లిక్ స్కూల్లో సౌరశక్తి, దాని ఉపయోగాలపై గురువారం సెమినార్ నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో చీఫ్ ఇంజనీర్ జిఎస్‌వై కేశవచర్యులు పాల్గొని మాట్లాడుతూ సోలార్ పవర్‌ను అందరూ ఉపయోగించుకోవాలని తద్వారా పర్యావరణం, సహజ వనరులు కాపాడాలన్నారు. కరెంటు బిల్లులు తగ్గుతాయని కూడా తెలిపారు. సౌరశక్తి వాడకంకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఏజెన్సీ ఏరియాల్లో ఉన్న గ్రామాలకు విద్యుత్ లైన్లు వేయటం చాలా వ్యయంతో కూడుకున్నదని, అటవీ శాఖ అనుమతులు కష్టమని రిమోట్‌గా ఉంటే ప్రాంతాలలో చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. సిలికాన్ ప్యానల్స్ తయారీలో అనేక మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని, రాబోయే కాలంలో సోలార్ కార్లని ఉపయోగించే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా. ఎన్.వి.రావు, కో-ఆర్డినేటర్ కె. రమేష్, ఎం.డి. షకీలా, జి. మల్లేశ్వరి పాల్గొన్నారు. అనంతరం కేశవచార్యులను సత్కరించారు.

కేశవచార్యులను సత్కరిస్తున్న ఎన్‌వి రావు

దళవాయి సుబ్బరామయ్య స్కూల్లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్‌లో గల దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ (డిఎస్ఎంసిఎం) ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల సమీపంలోని తూనుగుంట్ల వారి వీధిలో పాఠశాల విద్యార్థులు సుమారు 100 మంది విద్యార్థినిలు ముగ్గుల పోటీలతో అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని తూనుగుంట్ల వారి వీధి వాసుల సంఘం అందరూ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారథ్య వహించిన నిత్యం ఎడిబుల్ ఆయిల్ అధినేత చిత్రాల హరినాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభతో సందేశాత్మకమైనటువంటి ముగ్గులను చాలా చక్కగా అలంకరించారని తెలిపారు. పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే ఎన్నో మార్పులకు ఆరంభమని అర్ధమన్నారు. అదే విధంగా విద్యార్థులందరూ మంచి మార్పు వైపు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సామ రామారావు, శ్రీధర్, గుప్తా, సతీష్, లీనా, గిరిజ , రేఖ, రాణి, లక్ష్మీ డిజైనర్స్ సిద్ధార్థ బిల్డింగ్ తదితరులు సహకరించారు.

ముచ్చినపల్లిలో రీ సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డి గూడెం మండలం ముచ్చనపల్లి గ్రామంలో రీ సర్వే జరుగుచున్నందున పైఅధికారుల ఆదేశములపై గ్రామ సచివాలయం వద్ద రీసర్వే పై గ్రామసభ తహసీల్దార్ సుశీలదేవి, అధ్యక్షతన జరిగింది. దీనిలో రైతులు రీసర్వే చేసే సిబ్బందికి రైతులు వారి భూములకు సంబంధించి వారి వారి రుజువు ధ్రువ పత్రములు చూపించి సర్వే సక్రమముగా జరుగులాగున సహకరించ వలసినదిగా తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, మండల సర్వేయర్ మురళి, వి.ఆర్.ఓ. విజయకుమార్, గ్రామ సర్వేయర్ వేణు మరియు గ్రామ నాయకులు నాదెండ్ల చెన్నకేశవరావు, బెల్లంకొండ రవికుమార్ పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో గురువారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సిఎస్ఐ చర్చి శంకుస్థాపన చేశారు. దైవ సేవకులు, సంఘస్తులు, క్రైస్తవులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవన కార్యాలయంలో గురువారం విశ్రాంత ఉద్యోగుల డైరీని జగ్గయ్యపేట ఉప ఖజానా అధికారి ప్రవుల్ల కుమార్ గురువారం ఆవిష్కరించారు. మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 50 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విశ్రాంత అధ్యాపకులు కె సత్యనారాయణ, మేజర్ ఎస్వీవీ సత్యనారాయణ, అబ్బాస్ అలీ, మాదిరాజు కేశవరావు, జి శంకర్రావు, రామారావు, టి.ఎస్.ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ పర్యటన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పంచాయతీల పరిశీలనలో భాగంగా మండలంలోని తిరుమలగిరి, జయంతిపురం మరియు ధర్మవరప్పాడు తండా గ్రామ పంచాయతీలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. నితిన్ గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తిరుమలగిరి గ్రామంలో కొత్తగా నిర్మించిన గోకులం షెడ్లు పరిశీలించారు మరియు సూర్య ఘర్ యోజన పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

20 నుంచి భూరికార్డుల రీసర్వే : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వే భూమి రికార్డుల శాఖ ఆధ్వర్యంలో రీ సర్వే ప్రక్రియపై కృష్ణా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భవనం ఆడిటోరియంలో గురువారం రెవెన్యూ అధికారులు, సిబ్బందికి కార్యశాల నిర్వహించారు. ఉదయం బందరు డివిజన్ పరిధిలోని వారికి, మధ్యాహ్నం ఉయ్యూరు డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇరువురు రీ సర్వే ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ రీసర్వే రాబోయే సంవత్స రాలలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పక్కా ప్రణాళికతో పకడ్బందీగా చేపట్టాలన్నారు. జనవరి 20వ తేదీ నుంచి జిల్లాలో రీ సర్వే ప్రారంభమవు తుందన్నారు. తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు రీ సర్వే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారని, సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నాణ్యమైన రీ సర్వే చేయాలన్నారు. సమస్యలు గల భూముల విషయంలో జాగ్రత్త వహించాలని, అనుభవదారులు హక్కుదారులు, ప్రైవేటు ప్రభుత్వ భూములు, భూ సేకరణ భూములు గుర్తించి నమోదు చేయడంలో క్షుణ్ణంగా పరిశీలిం చాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్‌రావు, కేఆర్ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మచిలీపట్నం, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, బీఎస్ హేలా షారోన్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్, స్కూల్ యాజమాన్యం

'కొమ్మారెడ్డి' స్కూల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండలంలోని కొమ్మారెడ్డి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, స్కూల్ డైరెక్టర్ కామారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ వీజి శోభ, డైరెక్టర్ కొమ్మారెడ్డి హరిణి పాల్గొన్నారు. ముఖ్య అతిథి కాగిత కష్ణ ప్రసాద్ భోగిమంటలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో మంచి లక్షణాలు ఏర్పరచుకుని వాటిని సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరి రామదాసు, బుడబుక్కల వారు, గంగిరెద్దులాట అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరి లీలా కష్ణ, బడుగు వంశీ, మల్లంపూడి, ప్రెసిడెంట్ రేపు శ్రీనివాసరావు, ప్రసాదు, హెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

రంగవల్లులు పరిశీలిస్తున్న డిఇఒ రామారావు

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : తెలుగు సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేటట్లుగా విద్యార్థినిలు వేసిన సంక్రాంతి రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకు న్నాయని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి పి. వి. జె.రామారావు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ రుస్తుం బాధ పార్కు బాలికల హైస్కూల్ నందు వెలుగు ఫౌండేషన్ చైర్మన్ చందమామబాబు ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పాల్గొని విద్యార్థినిలు వేసిన ముగ్గులను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముగ్గులు ఒక అద్భుతమైన ప్రాచీన కళ అని నేటి తరానికి చిన్నతనం నుండి ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలు తల్లితండ్రులు ఉపాధ్యాయులు, తెలిసే విధంగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్ శ్రీనివాస్ సింగ్, ప్రధానోపాధ్యాయుడు బి. రామకష్ణ వసంతరావు, జగ్గారావు, ముంతాజ్ బేగం, జి రమాదేవి పాల్గొన్నారు

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-చలపల్లి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తుందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు అన్నారు. గురువారం స్థానిక బైపాస్ రోడ్ లో 61వ బూత్ పరిధిలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, కళత్తూరి నాంచారయ్య, మల్లంపల్లి మాధవరావు, శామీరుపేట వెంకటేష్, లుక్క రాఘవులు పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం కేలండర్ ఆవిష్కరణ

కేలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, కౌలు రైతులపై నల్ల చట్టాలను తెచ్చి నడ్డి విరుస్తున్నాయని స్వామినాథన్ సిఫార్సులు అమలుకు నోచుకోవడం లేదని సంయుక్త కిసాన్ మోర్చా ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ వడ్డే శోభనాద్రి శ్వరరావు అన్నారు. గురువారం శ్రామిక భవనంలో రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో 2025 కేలండర్‌ను శోభనాద్రిశ్వ రరావు చేతుల మీదగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, లౌకిక సామ్యవాద ఫెడరేలిజం స్ఫూర్తి మసకబారు తుందని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను గుప్పించి రైతులకు కౌలు రైతులపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ ధోరణిగా ప్రవర్తిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే శివనాగేంద్రం, పంచకర్ల రంగారావు, రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ శ్రీహరి,ఎం.నాగేశ్వరరావు, వి. శివశంకర్, రామకృష్ణారెడ్డి, బి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీవీ అకాడమీలో సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని జీవి అకాడమీ స్కూల్‌లో గురువారం భోగిమంటలతో, విద్యార్థుల కోలాటం ప్రదర్శనతో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా బాలికలకు రంగవల్లుల పోటీలు, బాలురకు పతంగ ప్రదర్శన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి స్కూల్ చైర్మన్ జీవి అకాడమీ సంస్థల అధినేత వెంపటి గోపీచంద్ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు విద్యార్థిని విద్యార్థులకు భారతీయ సంప్రదాయాల గురించి, సంక్రాంతి పండుగ విశిష్టత గురించి వివరించారు. ఈ సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ బందం తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : డిఆర్ఒ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఆర్ఒ, తదితరులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కోడిపందేలు నిర్వహిం చడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లాలో ఎక్క డా కోడిపందేలు జరక్కుండా తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కోడి పందాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను గురువారం జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు ఆయన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కోడి పందాల నివారణకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామస్థాయి బందంలో వీఆర్వో, పోలీస్ కానిస్టేబుల్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఉంటారని.. మండలస్థాయి బందంలో తహసీ ల్దార్, ఎస్‌హెచ్‌వో, మండల పశుసంవర్ధక అధికారి ఉంటారన్నారు. జిల్లాస్థాయి బందంలో ఆర్‌డీవో/సబ్ కలెక్టర్, డీఎస్పీ/ఏసీపీ, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్ సి హెచ్ నరసింహులు, సూపరిండెంట్ మురళీకష్ణ ఏవో వీరాంజనేయ ప్రసాద్ ఉన్నారు.

'విశ్వభారతి'లో సంక్రాంతి సంబరాలు

చిన్నారులకు భోగిపళ్ళు పోస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : రంగు రంగుల రంగువల్లులు, సంక్రాంతి పాటలు పాడి, భోగి మంటలు, గంగి రెద్దుల సన్నాయి వాయి ద్యాలు, ముత్యాల ముగ్గులు, గుమ్మడిపూలు, గొబ్బిళు ్ళ, చిన్నారుల ఆన ందోత్సాహాలతో చిన్నా రులు సంప్రదాయ వస్త్రధారణల మధ్య విశ్వభారతి హమ్మింగ్ బడ్స్‌లోని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. గురువారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పొట్లూరి శ్రీమన్నారాయణ, మంజులాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంకాత్రి పండుగను ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహించాలన్నారు. అనంతరం చిన్నారులకు భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రాధా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో నూతన బస్సులు ప్రారంభం

నూతన బస్సులు ప్రారంభిస్తున్న చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏపీఎస్ఆర్టీసీలో రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పదివేల ఎలక్ట్రికల్ బస్సులు ఏర్పాటుకు కషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తెలిపారు అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో గురువారం నూతనంగా మూడు బస్సులను ప్రారంభించారు. రెండు రాయచూరు సూపర్ లగ్జరీ బస్సులు ఒక భద్రాచలం హైయర్ ఎక్స్ప్రెస్ బస్సు ను నారాయణరావు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ మాట్లాడుతూ ఇప్పటికే 1000 ఎలక్ట్రికల్ బస్సులు ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇకనుంచి కొన్ని బస్సులన్నీ ఎలక్ట్రిక్ బస్సులే కొనుగోలు చేస్తామన్నారు. ఈ సంక్రాంతికి తెలంగాణతో పాటు పట్టణాలనుంచి గ్రామాలకు వచ్చే వారి కోసం 7200 ఆర్టిసి బస్సులు ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా సాధారణ చార్జీలకే స్పెషల్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ప్రైవేటు బస్సుల దోపిడీకి ప్రయాణికులు గురికాకుండా ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ నుంచి రాష్ట్ర రాజధాని అమరావతికి ఆర్టీసీ బస్సు నడపాలని కోరారు. ఆర్టిసి ఈడి జి విజయరత్నం అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఈ ఈ రాజశేఖర్ డిపిటిఓ వాణిశ్రీ, ఎంపీపీ తుంగల సుమతి దేవి, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు , డిపో మేనేజర్ హనుమంతరావు పాల్గొన్నారు

ఫొటోగ్రఫీలో వెంకటేశ్వరరావుకు రెండో స్థానం

ప్రజాశక్తి-తిరువూరు: అంతరించిపోతున్న గిరిజన జాతి నందు బోండా తెగ యొక్క సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి విధానాలపై ఒడిశా రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి ఫోటో గ్రఫీ వర్క్‌షాప్‌లో తిరువూరు నియోజవర్గ ఫోటోగ్రాఫర్ కుందేటి వెంకటే శ్వరరావు రెండవ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈనెల 5,6 తేదీల్లో ఒడిషా రాష్ట్రంలో బొండాస్ లో హుస్సేన్ ఖాన్ 7వ నేషనల్ ఫోటో గ్రఫీ వర్క్ షాప్ జరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణా టక, ఒరిషా రాష్ట్రాల చెందిన పాల్గొన్న ఈవర్క్ షాపులో విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామాని కి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ కుందేటి వెంకటేశ్వరరావు ఒడిషా రాష్ట్రం గోవిందపల్లి గ్రామానికి 70 కిలో మీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతం లోని బోండా తెగలోని ఒక కుటుంబం వారి జీవ న విధానంలో భాగంలో చంటి బిడ్డను ఒళ్లో కూర్చో పెట్టుకుని ఇంటి గుమ్మం ముందు మత్తు పానీయం సేవిస్తూ సేద తీర్చుకుంటున్న సన్నీ వేశాన్ని వెంకటేశ్వరరావు తన కెమెరాలో బంధిం చాడు. ఈఫోటోకు అతనికి రెండో బహుమతి దక్కింది. ఈ సందర్భంగా తిరువూరు ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు పుట్రేల పెళ్లి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు కాకిత రాము, కార్యదర్శి మల్లెం కిషోర్ కుమార్, రావిరాల నాగే'స్వరరావు, కోలికపోగు శ్రీనివాసరావు, వాణి శ్రీనివాసరావు, చిన్ని కృష్ణ, ఇందూరు శివ, గణపతి రామారావు, పసుపులేటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు..



జగన్‌ను కలిసిన వేల్పుల దంపతులు

ప్రజాశక్తి-వత్సవాయి

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం సాయంత్రం వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ నెడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి దంపతులు కలిశారు. ఈ సందర్భంగా జగన్‌ను సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

బ్యానర్ తొలగింపుపై ఫిర్యాదు

ప్రజాశక్తి-మైలవరం

వైసీపీ బ్యానర్ తొలగించడంపై ఆ పార్టీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి స్టేడియం పక్కన దేవుని చెరువుకు వెళ్లే రహదారి ప్రారంభంలో వైసిపి నాయకులు గత నెలలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీ బ్యానర్‌ని ఏర్పాటు చేశారు. దీనికి పక్కనే టిడిపి నాయకులు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. మైలవరం పంచాయతీ అధికారులు గురువారం వైసిపి ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించారు. దీంతో వైసీపీ నాయకులు మైలవరం పంచాయతీ కార్యదర్శి రఫీ అందుబాటులో లేకపోవడంతో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ మైలవరంలో టిడిపి నాయకులు ప్రధాన రహదారులు వద్ద స్థానికులకు ఇబ్బందిగా ఉన్నా రెండు మూడు నెలల నుంచి బ్యానర్లు అలాగే ఉంచారని, వాటిని తొలగించకుండా వైసీపీ బ్యానర్‌ని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అందరి బ్యానర్లు తొలగించాలని లేదంటే చూస్తూ ఊరుకునే లేదని హెచ్చరించారు.

విద్యార్థులకు ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విజయవాడలో ఈనెల 7, 8 తేదీలలో జరిగిన రాష్ట్ర సైన్స్ ఫెయిర్ లో జగ్గయ్యపేట పట్టణంలో గల జీ.వి.జె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు 10వ తరగతి విద్యార్థులు ఎం. నాగతేజ, వై. భార్గవ ధనుష్ లు గైడ్ టీచర్ జి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో తయారుచేసిన ప్రొటెక్షన్ వెహికల్ అండ్ బ్రిడ్జ్ ఫ్రమ్ ఫ్లడ్స్ అనే ప్రాజెక్ట్ విజయం సాధించి ఈనెల 20 నుండి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో తాతయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య ఆ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, దువ్వల రామకృష్ణ, అధ్యాపకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ కోర్టుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గ్రౌండ్ లో ఎర్ర శ్రీనివాస రావు ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ కోర్టుకు గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు, పీడీలు ఎం నాగేశ్వరరావు, సౌదా నాయక్, స్టేడియం ఇన్చార్జి గోపి, క్రికెట్ కోచ్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలకు సమీనా

ప్రజాశక్తి-తిరువూరు: ఏపీ స్టేట్ ర్యాంకింగ్ చెస్ పోటీలలో తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని షేక్ సమీనా అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణరాజు తెలిపారు. విజయవాడ కష్టలంక లో ఏపీఎస్ఆర్ ఎమ్ పాఠశాలలో ఆదివారం ప్రారంభమైన స్టేట్ ర్యాంకు చెస్ పోటీలను కలె క్టర్ డాక్టర్ లక్ష్మి షా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ చేతి మీదగా తమ విద్యార్థిని బహు మతి అందుకున్నట్లు చెప్పారు. ఈనెల 17, 18 19, 20, 21 తేదీలలో కాకినాడలోని పెద్దాపురంలో జరిగే నేషనల్ స్కూల్ గేమ్స్ లో షేక్ సమీనా పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు తెలిపా రు. జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభని కనపరచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేవి ధంగా షమీనాకు శిక్షణ ఇవ్వాలని ఆయన వ్యా యామో పాధ్యాయిని జి.సుకన్యకు సూచించారు.

ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్‌తో రాబడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సంపద సృష్టించడానికి చిన్న మొత్తంతో పెట్టుబడి ప్రారంభించడం, స్థిరంగా పెట్టుబడి కొనసాగించడం, క్రమశిక్షణతో ఉండటం అవసరమని, దీనికి ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్ దోహదపడుతుందని కె.శ్రీనివాస్ అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమన మాట్లాడుతూ సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (ఎస్‌ఐపి) ద్వారా మ్యూచువల్ ఫండ్స్. సంపద పెంచుకోవడానికి ఒక శక్తిమంతమైన, సులభ విధానమని తెలిపారు.

350 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పుల్లగూర ప్రభాకరరావు క్లినిక్ లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ వైస్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాసరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. విజయవాడకు చెందిన ఆంధ్ర హాస్పిటల్సుకు చెందిన డాక్టర్ అచ్యుతబాబు పర్యవేక్షణలో అమరావతి కంటి ఆసుపత్రి,దుహిత దంత వైద్యశాల సంయుక్తంగా మెగా వైద్య సేవలు నిర్వహించారు. 350 మంది రోగులకు డిపి, షుగర్, ఊపిరితిత్తులు, గుండె, ఈసీజీ, కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కాలవ శీతయ్య, వెంకటప్పయ్య, కోనేటి శ్రీనివాసరావు, సూదుల సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కలుపు మొక్కల నివారణకు 'క్రిస్టల్'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

వ్యవసాయ ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ గ్లోబల్ కొనుగోలును ప్రకటించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అంకుర్ అగర్వాల్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. క్రిస్టల్ యొక్క 13వ వ్యూహాత్మక లావాదేవీగా, 2021లో ఇండియన్ కాటన్, పెరల్ మిల్లెట్, మస్టర్డ్ సీడ్ పోర్ట్‌ఫోలియోను కొనుగోలు చేసిన తర్వాత బేయర్ నుండి రెండవ కొనుగోలుగా గుర్తించబడింది. అన్నారు. వరి కలుపునాశిని మార్కెట్లో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ నాయకత్వానికి మద్దతునిస్తూనే తమ ఈబిఐటీడీఏను 20 శాతం పెంచుతుందని తెలిపారు. ఎథోక్సిసల్ఫ్యూరాన్ వరి, తృణధాన్యాల పంటలలో విస్తృతకు కలుపు మొక్కలు, తుంగను సమర్థవంతంగా నియంత్రించడంలో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. అధునాతన కలుపు నిర్వహణ పరిష్కారాలతో రైతులను బలోపేతం చేయడంలో ఒక అడుగు ముందుకు వేశామని అన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ మరియు ఎస్ టిఈపి ఆర్గనైజేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కొండపల్లి క్రాంతి హై స్కూల్ లో కొండపల్లి డివిజన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ కొండపల్లి డివిజన్ ప్రెసిడెంట్ జోసేఫుమారి అధ్యక్షత వహించగా, వెనిగళ్ళ అమ్మాజీ కార్యక్రమానికి చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులలో ఉపాధ్యాయులు వ్యక్తిత్వ వికాస నిపుణులుగా వ్యవహరించాల్సిన తీరు, పిల్లలతో మెలగవలిసిన ప్రవర్తన, పాఠశాలల్లో ఎదుర్కొంటున్న పరిస్థితులు, తరగతి గదిలో సమన్వయంగా నడుచుకునే తీరు తదితర అంశాలపై వ్యక్తిత్వ వికాస నిపుణులు సైకాలజిస్ట్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రైనర్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ మహమ్మద్ హబీబుల్లా, ట్రెజరర్ ఎస్వీఎస్ఎస్ ప్రసాద్, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ యేషియా బాబు, వివిధ పాఠశాలల నుండి 70 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-వత్సవాయి: సంక్రాంతి పండుగ సందర్భంగా జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన లింగాల గ్రామంల్లో శివ పార్వతి పరమేశ్వర స్వామి దేవాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు. కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు ముగ్గుల పోటీలో పాల్గొనేవారు ముగ్గులు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే వారికి ప్రథమ ద్వితీయ తతీయ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొనాలని కోరారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి-మైలవరం: మైలవరంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసి సంక్రాంతి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు హరిదాసు, రైతు, పలు వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబ రాలు గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.స త్యవతి సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత ను విద్యార్థులకు వివరించారు. అనంతరం వివిధ కార్యక్రమాలతో పాటు రంగవల్లుల పోటీలో గెలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు తల్లులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.కె షోర్ బాబు, శ్రీవాహిని ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సి పాల్ ఆర్ .నాగేంద్రబాబు, ప్రిన్సిపల్ ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చైతన్య, తపోవనం, విజ్ఞాన్, నాగార్జున విద్యా సంస్థలు, మండలంలోని గండ్రాయి మండల పరిషత్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ వి కష్ణ, టి సుధారాణి, సుధీర్, నేలవెల్లి రమేష్ బాబు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీ పరిధి లో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అత్యంత వైభవంగా ముగ్గుల పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళగిరి సుహాసిని మాట్లాడారు. పొంగళ్ళ నిర్వహించి విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కొండపల్లిలోని డివిఐ పల్లె వాతావరణం ఉట్టిపడేలా పొంగళ్ళు, గుడిసె, చెరుకు గడలతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి ముగ్గులతో విద్యార్థినులు కోలాటం పాటలతో కేరింతలు కొట్టారు. **నందిగామ:** నందిగామ మండలం గొళ్లమూడి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హరిదాసు పాత్రలో పత్తిపాటి మహీధర్ ఆకట్టుకున్నారు. విద్యార్థిని,విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో నూతన వస్త్రాలతో ఆకట్టుకున్నారు. రాఘవపురం రోడ్‌లో ఉన్న ది న్యూ వేవ్ ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చైర్మన్, కరస్పాండెంట్ డా. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా. కందుల వెంకటరావు, వైస్ ప్రిన్సిపాల్ శాంతి శ్రీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభ హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. కరస్పాండెంట్ షేర్ ఆలీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హైస్కూల్‌కరస్పాండెంట్ ఎం.డి.. షేర్ ఆలీ, ప్రిన్సిపాల్ ఎం.డి.మస్తాన్ పాల్గొన్నారు.

మైలవరంలో...

నందిగామలో...

తిరువూరులో...

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : పంచాయతీ కార్యదర్శుల సంఘం గన్నవరం మండలం అధ్యక్షులుగా బుద్ధవరం పంచాయతీ కార్యదర్శి సరోజిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గన్నవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల, డిజిటల్ అసిస్టెంట్లు ఎంపీడీవో స్వర్ణలత ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా సరోజినీ, సెక్రటరీగా గన్నవరం పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, అసోసియేట్ సెక్రటరీగా సూరంపల్లి కార్యదర్శి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా నాగ సాయి, భార్గవ సాయి, జె పి నాయక్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షురాలు సరోజిని ని ఎంపీడీవో ఘనంగా సన్మానించారు.

సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఫణి రాజమోహన్ ఎంపిక



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గణితంలోని క్లిష్టమైన లెక్కలను విద్యార్థులకు సులు వుగా అర్థమయ్యే విధంగా తన తెలివి తేటలతో మెటీరియల్ రూపొం దించి రాష్ట్రస్థా యిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయలో స్థానం సంపాదించిన ఘనత తోటల వల్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్సు ప్రధానోపాధ్యా యుడు టీ. ఫణి రాజమోహన్‌కు దక్కింది. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పత్రిక ముఖంగా ఆయన సాధించిన సర్టిఫికెట్లు, షీల్డ్‌లను చూపించి వివరాలు తెలిపారు. ఈనెల 7, 8 తేదీలలో పోరంకులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఆయన పాల్గొని తమ ప్రతిభను చూపించారు. అందులో ఆయన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారు. ఈనెల 20 నుంచి 25 వరకు పుదుచ్చేరిలో జరగనున్న సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎన్నికయ్యారు. ఫణి రాజమోహన్ కనుగొన్న క.సా.గు. అంశాన్ని అన్ని పాఠశాలలకు తయారుచేసి పంపించి పాఠ్య పుస్తకాల్లో చేర్చుటకు చర్యలు తీసుకోవాలి ఎస్‌సిఈఆర్‌టి వారికి సూచించారు.

రహదారి భద్రత అందరి బాధ్యత : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రహదారి ప్రమాదాలను నివారించడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ప్రకటనలో తెలిపారు. ప్రమాదం జరిగాక బాధపడే కన్నా, ప్రమాదం జరగకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ,నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే నష్టపోయేది మీరు మాత్రమే కాదని, మీ నిర్లక్ష్య వైఖరి వల్ల మరో కుటుంబం రోడ్డుపై పడుతుందన్నారు, రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ వాహనాలను నడపాలని, సరైన ధవ పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జనవరి 1నుండి 31వరకు జరుగుతున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ప్రమాదం జరగడం వలన కలిగే అనర్థాలను, ప్రమాదం బారిన పడిన ఆ కుటుంబం ఏ విధంగా నష్టపోతుంది, అనే అంశాలను గూర్చి ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తున్నట్లు తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్, ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ ఇరుపక్కల వాహనాలను గమనించకపోవడం ఇలా చాలా రకాల కారణాలతో నిర్లక్ష్య పూరితమైన వ్యవహార శైలితో ప్రమాదాల బారిన పడుతున్నరన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మితిమీరిన వేగంతో వాహనం నడపకుండా, మన తోటి వారి భద్రత మన బాధ్యతగా స్వీకరించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.

పలుచోట్ల ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : బోగి మంటలు, రంగురంగుల రంగవల్లులు, డూడూ బసవన్న అంటూ గంగిరెద్దుల విన్యాసాలు, పిండివంటలు, ధాన్యపు రాసుల నడుమ సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా చిన్నారుల కేరింతలు, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ ఎంకె ఇంగ్లీషు మీడియం స్కూల్, శ్రీవిశ్వశాంతి స్కూల్లో గురువారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఎంకె ఇంగ్లీషుమీడియం స్కూల్లో జరిగిన సంక్రాంతి సంబరాల్లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఉయ్యూరు చైర్మన్ వి సత్యనారాయణ, ఆర్టీవో సుబ్బారావు అతిధులుగా హాజరై విద్యార్థులతో కలసి ఉల్లాసంగా గడిపారు. వివిధ అంశాల్లో పోటీల్లో విజేతలకు ఈసందర్భంగా బహుమతులు అందచేశారు. శ్రీవిశ్వశాంతి స్కూల్లో జరిగిన సంబరాల్లో పల్లెల్లో సంక్రాంతి పండుగ వాతావరణంతో విద్యార్థులు ఉల్లా సంగా గడిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంకె ఇంగ్లీషు మీడి యం స్కూల్ డైరెక్టర్ ఎంకే బాబు, స్కూల్ డైరెక్టర్ ఎం సూర్యప్రకాశ్, ఇతర డైరెక్టర్లు, ఉపాధ్యాయులు సంబ రాల్లో పాల్గొని విద్యార్థులతో కలసి ఉత్సాహంగా గడిపారు.

గుడ్లవల్లేరు మండలంలో సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రెడ్డి ఉమారాణి అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు 30 మంది రంగవల్లుల పోటీలలో పాల్గొన్నారు. ఈ సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులు డప్పు కలను ప్రదర్శించడంతోపాటు భోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్ ఉమారాణి స్వయంగా తయారు చేసిన సంక్రాంతి పొంగళ్ళు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఏఏఎన్ఎంఅండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్, సంత రోడ్లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా జరిగాయి. ముగ్గుల పోటీలు , ఫ్యాన్సీ డ్రెస్, పాటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.బాలికలకు భోగిపండ్లు పోయిట, భోగిమంటలు, హరిదాసు సంకీర్తనలు, సోది చెప్పడం, ముగ్గులు, గాలిపటాల ఆటలు, విద్యార్థులు నత్యాలతో ఎంతో ఆనందకరంగా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, సీతారామస్వామి, స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస మూర్తి, ప్రిన్సి పాల్ సాతులూరి లీనా, సాయి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : వీరవల్లి గ్రామంలో మమతల పందిరి వారి స్కిల్ డెవలప్మెంట్ నారిశక్తి వారి కుట్టు మిషన్ కేంద్రంలో ముగ్గుల పోటీలు, వివిధ ఆటల పోటీలు, భోగీ మంటలు, చిన్నారులకు భోగిపళ్లు మన సంస్కృతి ప్రతిబింబిం చేయట్టట్లు గా అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, మమతల పందిరి సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు దాసరి బాలవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. నెహ్రూ యువ కేంద్ర కృష్ణా జిల్లా యువ అధికారి సుంకర రాము, దిరిశం బాలకోటయ్య , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలని నిరసనలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని, వెంటనే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముమ్వ మోహన్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కపిలేశ్వరపురంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పామిడిముక్కల మండల అధ్యక్షులు కాగిత సోమేశ్వరరావు, రాష్ట్ర ఆదివాసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు భుజంగ, ం నాయక్, నాయకులు నల్లూరి పాపారావు, బిట్టు శ్రీనివాసరావు, పెట్లే రామదాసు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అవనిగడ్డ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ పాదాల దగ్గర కాంగ్రెస్ నాయకులు లేఖలుంచారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు : పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం 3వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థులు అన్ని ఇంజనీరింగ్ విభాగాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జె శివకుమార్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లె ర్నింగ్ ఇంజనీరింగ్ బ్రాంచ్లో ఎస్ శ్రావణి 99.4 శాతం, కె. నవ్యశ్రీ 99.8శాతం, ఎల్ హర్షిణి 97.6 శాతం, క్రౌడ్ కంప్యూటర్ అండ్ బిగ్ డేట్రా బ్రాంచ్ నందు కె లక్ష్మీకాంత్ 98శాతం, జి.మోహన్ కృష్ణ 96 శాతం, వి నాగలక్ష్మి 95.5 శాతం మార్కులు సాధించగా వీరితో పాటు మిగిలిన విభాగా ల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించారని తెలి పారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిచెప్పిన విద్యా ర్థులను కళాశాల యాజమాన్యం అభి నందించింది.

మాట్లాడుతున్న తహసీల్దార్ బి.విజయప్రసాద్

కోడిపందేలు చట్టరీత్యా నేరం : తహశీల్దార్

ప్రజాశక్తి-ఘంటసాల : కోడిపందేలను నిర్వహించటం, పాల్గొనటం చట్టరీత్యా నేరమని ఘంటసాల తహసీల్దార్ బి.విజయప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కోడిపందేలు జరుగకుండా తగు చర్యలు చేపట్టాలని గ్రామ కమిటీ సభ్యులకు తహసీల్దార్ సూచించారు. కోడిపందాలు నిర్వహణకు ఎక్కడైనా పొలాలు లెవలింగ్ చేసి బరులు ఏర్పాటు చేస్తుంటే గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు సమాచారం అందిం చాలని పేర్కొన్నారు. ఎంపిడివో డి.సుబ్బారావు మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహించటాన్ని గ్రామస్థాయిలో గుర్తించి పోలీసు, రెవెన్యూ వారికి సమాచారం అందజేయాలన్నారు. ఎస్ఐ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కోడిపందాలు, పేకాటను నివారించేందుకు గ్రామస్థాయి, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు కోడిపందాల నిర్వహించకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి మనోజ్, పంచాయతీ కార్యదర్శులు, మహిళా కానిస్టేబుళ్ళు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో సంక్రాంతి పండుగను సంప్రదాయకబద్ధంగా జరుపుకుం దామని కోడూరు మండల తాసిల్దార్ బి శ్రీనునాయక్ అన్నారు. గురువారం కోడూరులోని తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మండల స్థాయి, గ్రామస్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాలలో కోడి పందాలు, గ్యాంబ్లింగ్స్, లిక్కర్ అమ్మకం వంటి వాటిని ప్రభుత్వం నిషేధించింది కావున ప్రజలు ఎవరు వాటి జోలికి వెళ్లకుండా ఇంటి వద్ద సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి సుధా ప్రవీణ్, పిఓపిఆర్డి నాగరావతి, ఆర్ ఐ సుభాషిని వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ు

మంత్రిని కలిసిన రావి

ప్రజాశక్తి - గుడివాడ : గిడ్డంగుల సంస్థలో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చెం నాయుడు కార్యాలయంలో ఈ మేరకు రావి వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న గోదాములు తక్షణమే వినియోగంలోకి వచ్చేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.

కిశోర వికాసంపై సమావేశం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎకెటిపిఎం గరల్స్ హైస్కూ లులో కిశోర బాలికలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు బాలికలకు అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్ప్‌లైన్ నెంబర్ 1098 గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, 8వ వార్డు సచివాలయం ఎంఎస్‌కె సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

- జనవరి 10వ తేదీ శుక్రవారం రామోజీరావు సాహిత్యవేదికపై ఏడు గంటలకు నేషనల్ బుక్ ట్రస్ట్ పుస్తకావిష్కరణ.
- ఆరు గంటలకు 'జీవితం అవగాహన' పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఐఏయస్ అధికారులు కాంతిలాల్ దండే, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీషా కార్యక్రమంలో పాల్గొంటారు.
- రతన్ టాటా పిల్లల ప్రతిభా వేదికపై సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు మన చుట్టూ సైన్స్ అండ్ ఫన్ మ్యాథ్స్.

పోరాటయోధుడు చలం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సమాజం యొక్క అరసికత మీద చలం అనుక్షణం పోరాడాడని ప్రముఖ రచయిత్రి వాడ్రేవు వీరలక్ష్మి అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహెూత్సవం ఎనిమిదో రోజు గురువారం రామోజీరావు సాహితీ వేదికపై మొదటి కార్యక్రమంగా గుడిపాటి వెంకట చలం రచించిన 'అమీనా', 'వివాహం', 'అరుణ', 'దైవమిచ్చిన భార్య' నవలలను ఆమె ఆవిష్కరించారు. ఆయన మాటలు కుంచెం, కత్తి, తుఫానులాంటి మాటలతో సమాజాన్ని మార్చేందుకు ప్రయత్నించాడని చెప్పారు. ఆయన రచనలు చదువుతుంటే శరీరంలోకి కొత్త నెత్తురు ఎక్కుతున్నట్లు ఉంటుందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన డా. వావిలాల సుబ్బారావు మాట్లాడుతూ సమాజానికి చలం రచనలు ఎప్పటికీ అవసరమేనన్నారు. చలం జీవితంలో ఒక రకమైన సమస్యకో, ఒక రంగానికో పరిమితమైనవాడు కాదన్నారు. అందుకే అమరావతీ పబ్లికేషన్స్ వారిచే ఈ రచనలు పునర్ముద్రింపజేశామని చెప్పారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ చలం రచనలను అధ్యయనం చేయడం, వాటి గురించి మాట్లాడుకోవడం ఒక ఉత్తేజకరమైన కార్యక్రమం అన్నారు. రచయిత్రి గోటేటి లలితాశేఖర్ సభలో పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నేటి తరం పిల్లలు తెలుగు చదవలేకపోవడం శోచనీయమని, పుస్తకాలు చదివించడం విద్యావిధానంలో భాగం కావాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం రామోజీరావు సాహితీ వేదికపై రెండవ కార్యక్రమంగా గ్రంథాలయ పునర్వికాస సదస్సు నిర్వహించారు. దానిలో ప్రధాన వక్తగా మాట్లాడుతూ తెలుగు జాతి చైతన్యానికి, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటానికీ గ్రంథాలయ ఉద్యమమే కారణమని చెప్పారు. పిల్లలలో పఠనాసక్తిని పెంపొందింపజేసే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. దేవాలయాల వ్యవస్థకు, గ్రంథాలయ వ్యవస్థకు ప్రభుత్వాలు న్యాయం చేయలేకపోతున్నాయని అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాలకు స్వయం సమృద్ధి కల్పించేందుకు చదువరులు ఉద్యమించాలనీ. ప్రభుత్వాలను నిలదీయాలనీ ఆయన ఆకాంక్షించారు. కొత్త రాష్ట్రంలో జాతికి గర్వకారణమయ్యే రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు ఎస్. వెంకటనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థ నిర్వీర్యం అయిపోవడం సమాజానికి మంచిది కాదన్నారు. సాహిత్య అకాడమీ సభ్యులు ఎమెస్కో విజయకుమార్ మాట్లాడుతూ సమాజానికి గ్రంథాలయాల అవసరం ఉందని ఆలోచనాపరులంతా కలసి నిరూపించాల్సిన తరుణం ఆసన్నమయ్యిందన్నారు. సమాజంలో పుస్తక పాఠకులున్నారని నిరూపిస్తేనే రాజకీయ వ్యవస్థ గ్రంథాలయాల పునర్వికాసానికి మద్దతునిస్తుందన్నారు. సాంప్రదాయిక ప్రచురణరంగానికి రచయితల మీద పట్టు తగ్గిపోయిందన్నారు. దీనివల్ల రచయితల్లో ఐక్యమత్యం తగ్గిపోయిందన్నారు. వీటన్నిటి వల్లా ప్రభుత్వాల మీద వత్తిడి చేసే వ్యవస్థలు ఏర్పడలేదన్నారు. వివిధ రంగాలతో తెలుగు ప్రచురణరంగానికి అనుబంధం తగ్గిపోతోందోన్నారు. చదువరులంతా కలసి వ్యవస్థల మీద వత్తిడి తెచ్చేలా ప్రజాగళాన్ని చైతన్యపరచాల్సిన అవసరం ఉందన్నారు. తప్పుల్లేకుండా తెలుగు రాయగల సమూహాలను వృద్ధి చేయాలని ఆకాంక్షించారు. వికీపీడియా కార్యకర్త రహమాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలను ఎలా వినియోగించుకోవాలి అనే అవగాహన నేటి తరానికి కరువయ్యిందన్నారు. అందువల్లే అవి క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయన్నారు. గ్రంథాలయాలను సాంస్కృతి కేంద్రాలుగా, సామాజిక కార్యక్రమాలకు కూడళ్లుగా మార్చాలన్నారు.

మాట్లాడుతున్న సాహిత్య అకాడమీ సభ్యులు ఎమెస్కో

ఆధునిక పరిస్థితులకు తగినట్లు గ్రంథాలయాల చట్టానికి మార్పులు చేయాలన్నారు. సాంకేతిక సౌకర్యాలను వాడి అంతర్జాలంలోని సమాచారం అందరికీ అందుబాటులోకి తేవాలన్నారు. క్రియేటివ్ కామన్స్ శ్రీపతి మాట్లాడుతూ పుస్తకాలకు సంబంధించి కాపీరైట్స్‌ను సరళీకరించాలని ఆకాంక్షించారు. మనసు ఫౌండేషన్ బాధ్యులు మన్నెం రాయుడు మాట్లాడుతూ పఠనాసక్తి తగ్గిపోవడం గ్రంథాలయాల సమస్యకు మూలకారణమన్నారు. వల్లూరి శివప్రసాద్ గ్రంథాలయ్యాలో మౌలిక వసతి సౌకర్యాల లేమి పాఠకులు వారికి దూరం అయ్యేలా చేస్తోందన్నారు. ప్రజల నుంచి వసూలు చేస్తున్న గ్రంథాలయ సెస్సును పూర్తిగా గ్రంథాలయాల అభివద్ధికే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాశక్తి లక్ష్మయ్య, విశాలాంధ్ర మనోహర్ నాయుడు తదితరులు సభలో పాల్గొన్నారు.

బహుజనుల విద్యకు శ్రమించిన షేక్ ఫాతిమా

జయంతి వేడుకలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

బహుజనుల విద్య కోసం షేక్ ఫాతిమా శ్రమించారని పలువురు వక్తలు కొనియాడారు. విజయవాడ లోని బుక్ ఫెస్టివల్‌లో గురువారం భారతదేశ తొలి ముస్లిం అధ్యాపకురాలు ఫాతిమా షేక్ జయంతి వేడుకలు జైభీమ్ బుక్ స్టాల్ వద్ద జరిగిన ఈ వేడుకల్లో పంచాయతీ రాజ్ డిఇ కె రమణయ్య, సాహితీ వేత్త గోళ్ళ నారాయణరావు, సామాజిక కార్యకర్త చౌకిడి కృష్ణ, గడ్డం నగేష్, ఆర్ బాజీ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, వెంకటరావు, మూమెంట్ 21 క్రియాశీలక సభ్యులు ఆర్ఇ థామస్, బి కుమార్, బి కోటేశ్వరరావు, సాయి బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ప్రథమ ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ చిత్రపటానికి వీరంతా పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో మెజారిటీగా ఉన్న బహుజనుల విద్య కోసం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ చేసిన కషి వెలకట్టలేనిదన్నారు. అట్టడుగు వర్గాల విద్య కోసం మనువాద ఉన్మాదాన్ని ఎదిరించి నిలబడిన గొప్ప మహిళ అని, అటువంటి చారిత్రక విద్యావేత్త, ఆణిముత్యాల జయంతులను జరుపుకోవటం ఆనందదాయకమని అన్నారు. దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థ రాజ్యమేలుతున్న 18వ శతాబ్దపు కాలంలో మెజారిటీ బహుజనులైన మూల నివాసులకు విద్యను నిషేధించారని, మహారాష్ట్రలోని పూనేలో 9 జనవరి 1831న జన్మించిన ఫాతిమా షేక్... శూద్రులు, అతిశూద్రులు, వితంతు బ్రాహ్మణ మహిళల విద్య కోసం కృషి చేశారన్నారు. తన సోదరుడైన ఉస్మాన్‌తో కలిసి తన ఇంటినే పాఠశాలగా మార్చి బాలికలకు, బాలురకు విద్యను బోధించారని,అలాగే వ్యవసాయ కార్మికులకు రాత్రి పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. దేశ చరిత్రలో విద్యా విప్లవం గురించి మాట్లాడారని గుర్తుచేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే తల్లిదండ్రులను మనువాదులు బెదిరించటంతో వారు భయభ్రాంతులకు గుర్రై సావిత్రిబాయి పూలే దంపతులను ఇంటి నుండి బహిష్కరించారని, దీంతో ఈ దంపతులకు ఫాతిమా షేక్, ఉస్మాన్ షేక్ ఆశ్రయం కల్పించారని తెలిపారు.

'విశ్వం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మన భూమిచుట్టూ ఆవరించుకుని దానికి ఆలంబనగా నిలిచిన అంతరిక్షాన్ని, దానితో కూడిన విశ్వాన్ని అధ్యయనం చేయడం, ఆదిమానవుడి నుంచీ నేటి వరకూ కూడా చాలా ఆసక్తికరమైన విషయమని శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఎనిమిదో రోజు గురువారం రామోజీరావు సాహితీ వేదికపై మూడో కార్యక్రమంగా గంటా సత్యకుమార్ రచించిన 'విశ్వం' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. విశ్వంపై, అంతరిక్షంపై నేటి తరానికి దగ్గర చేయడానికి, మూఢనమ్మకాలను దూరం చేయడానికీ ఈ రచన ఉపయోగపడుతుందన్నారు. మనోహర్ నాయుడు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. రాష్ట్ర సజనాత్మకత, సాంస్కృతిక సమితి అధ్యక్షురాలు తేజస్విని పొడపాటి మాట్లాడుతూ విద్యార్థులకు ఖగోళం మీదా, విశ్వం మీదా ఆసక్తికలిగేలా చేసి ఎందరో సైంటిస్టులయ్యేలా చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విశ్రాంత అధ్యాపకులు గుమ్మా సాంబశివరావు పుస్తకాన్ని పరిచయం చేస్తూ విశాల విశ్వానికి సంబంధించిన ఖగోళ వివరాలను సామాన్య పాఠకులకు అర్థమయ్యేలా ఈ రచన సాగిందన్నారు. తెలుగు అధ్యాపకులు కప్పగంతు రామకృష్ణ పుస్తకాన్ని సమీక్షించారు. సాంస్కృతిక సేవకుడు గోళ్ల నారాయణరావు, భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, విశ్రాంత అధ్యాపకులు గంటా రామప్రసాద్ సభలో పాల్గొని ప్రసంగించారు.

శారదలో సంబరాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గాంధీనగర్ లోని శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే పాఠశాలలో బొమ్మల కొలువు.. ఆట పాటలతో చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల విజేతలకు శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుండా అర్చన బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎస్.మూర్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ బ్రైన్స్‌లో సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని లిటిల్ బ్రైన్స్ పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. పల్లెలలో పండుగను ఏవిధంగా చేస్తారో ఆవిధంగా పాఠశాలను చక్కగా అలంకరించి వేడుకలు నిర్వహించారు. స్కూల్ ఆవరణ అంతా పచ్చటి మామిడి తోరణాలతో, పువ్వులతో అలంకరించారు. పిండి వంటలు, ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గాలిపటాలు ఇలా సందడి..సందడిగా పాఠశాల ఆవరణ ఉండటంతో ముందే సంక్రాంతి వచ్చిన విధంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగలలో సంక్రాంతి ప్రధానమైనది అన్నారు. ఈ పండుగను ప్రతి ఒక్కరూ జరుపుకుంటారని అన్నారు. పండుగ విశిష్టత... మన సంస్కృతి సంప్రదాయాలను నేటి తరం విద్యార్థులకు తెలియచేసేందుకు ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. మన సంస్కృతి ప్రపంచంలోనే గొప్పదని, ఎంతో చరిత్ర ఉందని నేటి తరం విద్యార్థులకు తెలియచెప్పడంతో పాటు ఆచరించేవిధంగా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ ముక్తేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.